بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 29.04.2022 (Telugu)**

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశముల ఆధారంగా తమ జీవితములను చక్కదిద్దుకొనుటకు ఒక అద్భుత ప్రణాళిక విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 29.04.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. రమజాన్ వచ్చినది, దానిని సద్వినియోగం చేసుకొనుటకు ప్రయత్నించిన వారి కొరకు శుభములు ప్రసాదిస్తు గడిచిపోయినది. నిస్సందేహంగా అనివార్య ఉపవాసముల నెల ముగిసిపోయినది, కాని ఇతర విధిగావించబడిన ప్రార్థనల ప్రమాణికమును మరింత పెంచుకొను, వాటిలో ప్రగతి సాధించు సమయము ప్రారంభమైనదని ఒక వివేకి, స్వచ్ఛమైన విశ్వాసి ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. రమజాన్ తర్వాత మనము మన విధులను, హక్కులను చెల్లించు ప్రామాణికములను ఎలా కొనసాగించుకోవలెనో మనము విస్మరించినచో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిన విధంగా మన రమజాన్‌ను మనము గడుపుకోలేనట్లగును.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన సేవకులైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రతి విషయములో చాలా స్పష్టంగా మనకు మార్గదర్శకము చేసినందున మనము ఎంతో అదృష్టవంతులము. తమ జీవితములు గడుపుకొనుటకు వారు మనకు ఒక ప్రణాళిక అందించారు. ఈ ప్రణాళిక ప్రకారము మన జీవితములను మనము గడుపుకొనుటకు ప్రయత్నించినచో నిశ్చయముగా పుణ్యములలో ముందడుగు వేయుటకు, ప్రగతి మార్గములలో నడిపించు మార్గములలో నడిచినవారము కాలగము. ఇవి ఒక రమజాన్ నుండి రెండవ రమజాన్‌ను కలుపు మార్గములు. ఈ వ్యవధిలో జరుగు తప్పులు, పాపముల నుండి రక్షించు మార్గములు లేదా క్షమించవేయు మార్గములు ఇవి. కావున వారి (అ) ఉపదేశములలోని కొన్నిటిని ప్రస్తుతం నేనిప్పుడు ప్రవేశ పెట్టెదను.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పదే పదే ఒక విశ్వాసికి ఇట్లు సూచించిరి. నమాజ్‌ను విడిచిపెట్టుట మానవుణ్ణి అవిశ్వాసము, అన్యారాధనకు సమీపమున చేర్చును. ఇంకా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ప్రళయ దినమున అన్నిటికంటే ముందు మానవులతో నమాజ్ గురించి ప్రశ్నించబడును. ఈ పరీక్షలో మావనవుడు ఉత్తీర్ణుడైనచో అతడు సఫలుడు, విజయుడు అగును. ఇది నమాజ్ ప్రాముఖ్యత. ఇదొక ప్రత్యేక మాసముతో ప్రత్యేకించబడలేదు. ఒక రోజు ఐదు పూటల నమాజ్ గురించి ఇందులో సూచించబడెను.

నమాజ్ ప్రాధాన్యత గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు పదే పదే ఆదేశించారు. ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْاِنْسَ اِلَّا لِيَعْبُدُوْنِ అనగా మానవుడు ప్రార్థన కొరకే పుట్టించబడెను. కనుక ప్రార్థనలో మానవుడు పుట్టించబడిన ఉద్దేశమైన అభిరుచి, ఆనందమును కూడ

గుర్తుంచుకోవలెను. ప్రతి దానిలో ఒక అభిరుచి గలదు. మనిషి దానితో ఆనందము పొందుతాడు. కనుక మానవుడు ప్రార్థనలో ఎందుకు దానిని పొందకూడదు. ఇట్లనిరి. ఇందులో కూడ అభిరుచి, ఆనందము గలదని బాగా అర్థము చేసుకోండి. ఇది ప్రపంచములోని సర్వ అభిరుచులు, ఆనందముల కంటే గొప్పది, అద్భుతమైనది.

ఇట్లనిరి. ఒక విషయము మానువునికి తెలియనప్పుడు, అతని అభిరుచి అర్హతలు పూర్తిగా నాశనమైనప్పుడు అతడెలా ఒక వరము నుండి లేదా దాని అభిరుచితో లబ్ది పొందగలడు. దీని పరిష్కారము కొరకు కూడ వారు ఒక పద్ధతిని తెలిపారు. ఇట్లనిరి. అల్లాహ్ తఆలాతో అతి దుఃఖము, ఉద్రేకముతో ఇలా దుఆ చేయవలెను. నువ్వు ఫలములు, వస్తువుల అభిరుచి ప్రసాదించినట్లే నమాజ్, ప్రార్థన అభిరుచి కూడ ఒకసారి ప్రసాదించుము. అప్పుడే అభిరుచి లభించును. ఇలా అభిరుచి లభించినప్పుడు ఆ అభిరుచి గురించి తెలియును. తద్వారా ఇట్లు శ్రద్ధ కలుగును. ఏదేని అందమైన దానిని ఎంతో అభిరుచితో మానవుడు చూచినప్పుడు అది బాగా గుర్తుండిపోవును. ఇలాగే ఏదేని అందవిహీన దానిని చూచినప్పుడు దాని పరిస్థితి మొత్తం అద్దంపట్టినట్లు మానవునికి జ్ఞాపకము వచ్చును. కాని ఎలాంటి సంబంధము లేకున్నచో అది గుర్తుండదు. ఇలాగే నమాజ్ చదవనివారి దృష్టిలో నమాజ్ ఒక పన్ను మాత్రమే. ఎందుకనగా అనవసరంగా చలిలో వుజూ చేసుకొని మంచి నిద్రను విడిచి అనేక బాధలను ఎదుర్కొని నమాజ్ సలుపవలసి వుంటుంది. నమాజ్ బదులు నిద్రించుటలో, నిద్రలో అతనికి ఎక్కువ ఆనందము కలుగుతుంది. ఇట్లనిరి. అతనికి తెలియనందున అతనికి ఆనందము ఎలా లభించును. వినమ్రుడైన విశ్వాసి వరుసగా నమాజ్ చదవవలెను. స్థిరత్వముతో నమాజ్ చదువుతు పోయినచో తుదకు అతనికి ఆనందము లభించును. మద్యానికి అలవాటు పడిన వ్యక్తి మదిలో ఒక ఆనందము పొందాలని ఆలోచన వుంటుంది. దానిని పొందాలని అతడు లక్ష్యము పెట్టుకుంటాడు. కావున నమాజ్‌లో శక్తులన్నిటిని వినియోగించి ఆ అభిరుచిని పొందుటకు కృషి చేయవలెను. దుఆలు చేస్తూ కృషి చేయవలెను. కనీసం ఆ మద్యానికి బానిసైన వ్యక్తి వలె ఎంతో వినమ్రత, ఉద్రేకముతో ఎంతో దుఃఖము, బాధతో ఇట్లు దుఆ చేయవలెను. ఓ అల్లాహ్ తఆలా ఆ ఆనందము పొందుటకు నన్ను అనుగ్రహించుము. వారిట్లు తెలిపిరి. నేను నిజంగా తెలుపుతున్నాను. నిశ్చయముగా ఇంతటి బాధతో దుఆ చేసినప్పుడు అభిరుచి కూడ లభించును. ఈ అభిరుచిని, ఆనందమును పొందుటకు, ఈ వ్యాధి నుండి బయట పడుటకు కూడ తప్పక దుఆ చేయవలెను. కేవలం తమ ప్రాపంచిక కోరికలను పూర్తి చేయుటకు మాత్రమే దుఆ చేయక ఇందుకు కూడ దుఆ చేయవలెను. ఎలాగైతే మానవుడు వ్యాధి నుండి స్వస్థత పొందుటకు ప్రతి మార్గమును వినియోగించునో, చికిత్స చేసుకొనునో అలాగే ఇందుకు కూడ చేయవలెను.

నమాజ్‌ను చక్కదిద్దుకొంటూ ఎలా చదవాలని కొందరు ప్రజలు అడుగుతుంటారు. కావున నమాజ్‌ను చక్కదిద్దుకొంటూ చదువుటకు నెమ్మదిగా, ప్రతి దుఆను, ప్రతి రకాతుకు పూర్తి సమయము కేటాయిస్తు ప్రశాంతంగా నమాజ్ చదవవలెను.

ఇలాగే నమాజ్‌ను అర్థము చేసుకుంటూ చదువుటకు ప్రయత్నించిన తర్వాత ఒక విశ్వాసుడు పవిత్ర ఖుర్‌ఆన్ వైపు కూడ దృష్టి సారించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్ పఠించుటలో, ఆచరించుటలో మన జమాఅత్ శతవిధాలా ప్రయత్నించవలెను. ఇప్పుడు పవిత్ర ఖుర్‌ఆన్ ఆయుధమును మీరు ధరించినచో విజయము మీకు లభించును. ఈ కాంతికి పోటీగా మరే అంధకారము నిలువలేదు.

పుణ్యములను కొనసాగించుటకు వారిట్లు మార్గదర్శనము చేశారు. ధర్మమునకు తప్పక ప్రాపంచికముపై ప్రాధాన్యత ఇవ్వండి. ఇందుకు విశ్వాసములో దృఢత్వము అవసరమున్నట్లే అవగాహన, ఆచరణ కూడ చాలా ముఖ్యమే. ఇందుకు కృషి చేయవలెను.

ఇలాగే రమజాన్ అనుగ్రహమును కొనసాగించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మనకు ఒక మార్గము చూపుతు ఇట్లనిరి. పరస్పరం సత్సంబంధములను చూపాలని మనకు రమజాన్ చూపించిన వాటిని కొనసాగించవలెను. పరస్పరం ఆప్యాయత, సోదరభావమును పెంచుకోవలసిన, ఒకరు మరొకరి హక్కులను

చెల్లించవలసిన అవసరముంది. వారిట్లు తెలిపిరి. పరస్పరం నిజమైన సానుభూతి లేనంత వరకు మన జమాఅత్ ప్రగతి చెందదు. ఇట్లనిరి. మన జమాఅత్‌లో మనకు వీరులు అవసరం లేదు. ప్రవర్తనలను మార్చుకొను శక్తి కలిగిన వ్యక్తులు మనకు అవసరమున్నారు. రమజాన్‌లో ఏర్పడిన నిష్టాపరత ఆశించునదేమనగా పరస్పర సంబంధములను మెరుగుపరచుకోవలెను. ఒకరు మరొకరితో సమస్యలను, ప్రవర్తనలను, సద్గుణములను చూపించుకోవలసిన అవసరమున్నది.

ఇంకా వారిట్లు తెలిపిరి. నేను చాలా సార్లు చెప్పాను. మీరు పరస్పరం కలిసి మెలిసి వుండండి. ఐక్యముగా వుండండి. మీరందరు కలిసి ఒకే ఉనికిలా వుండండి లేనిచో భేదము ఏర్పడునని అల్లాహ్ తఆలా ముస్లిములకు బోధించెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు బోధించిరి. పరస్పరం ప్రేమానురాగాలతో వుండండి. ఒకరు మరొకరి కొరకు పరోక్షంగా దుఆలు చేయండి. ఒక వ్యక్తి ఇతరుని కొరకు పరోక్షంగా దుఆ చేసినప్పుడు నీకు సైతం అలాగే జరుగుగాక అని దేవదూత దుఆ చేయును. మానవుని దుఆ ఆమోదించబడకున్నను దేవదూత దుఆ ఆమోదించబడును. మీలోని ప్రతి ఒక్కరు తనకు ఆశించునదే ఇతరుల కొరకు ఆశించనంత వరకు నా జమాఅత్‌లో మీరు లేరని గుర్తుంచుకోండి. ఇటువంటి వ్యక్తి ఆపద, బాధలో వున్నాడు. అతని అంతము శభము కాదు.

వారిట్లనిరి. దేవుణ్ణి ప్రేమించడం అనగానేమి? తమ తల్లిదండ్రులు, భార్యా పిల్లలు, తమ ప్రాణము అనగా ప్రతి దానిపై అల్లాహ్ తఆలా ప్రేమకు అధిక ప్రాధాన్యత ఇవ్వవలెను. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు గలదు. మీరు మీ తండ్రులను స్మరించుకున్నట్లే అల్లాహ్ తఆలాను స్మరించుకోండి లేదా అంత కంటే ఎక్కువ. తీవ్ర ప్రేమతో గుర్తు చేసుకోండి. నిజమైన దైవ ఏకత్వ స్థాపన కొరకు అల్లాహ్ తఆలా ప్రేమను పూర్తిగా పొందండి. ఆచరణ భాగము పూర్తి కానిదే ఈ ప్రేమ పూర్తి కాదు. ఇందుకే దేవుని మార్గములో తమ జీవితము త్యాగము చేయండి. ఇదే ఇస్లాం అనబడును. ఈ ఉద్దేశము కొరకే నన్ను పంపబడెను. ఈ ఉద్దేశము కొరకు జారీ చేసిన ఈ చెలిమ వైపు రాని వ్యక్తి దురదృష్టవంతుడు. ఇబ్రాహీమ్ అలైహిస్సలాంలో ఇదే గొప్ప వినమ్రత వుండెను. అందుకే వారు కుమారుని త్యాగము కొరకు సిద్ధమైరి. అనేక ఇబ్రాహీమ్‌లను సిద్ధము చేయాలనేదే ఇస్లాం అభిమతం.

ఇబ్రాహీమ్ విశ్వసనీయులని అల్లాహ్ తఆలా వారి విశిష్టతను ప్రస్తావించెను. మీలోని ప్రతి ఒక్కరు ఇబ్రాహీమ్ కావాలని ప్రయత్నించవలెను. దేవుడు మోసపోలేడు. అతణ్ణి ఎవరు మోసము చేయలేరు. అందుకే మీరు స్వచ్ఛమైన వినమ్రత, సత్యతను పుట్టించుకొనుట అనివార్యము. ఇందుకు మీరు స్థిరమైన స్వభావముతో అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లండి. ఉదయించే ప్రతి రోజును విశ్వసనీయతతో అల్లాహ్ తఆలాతో సంబంధమును మెరుగుపరచుకొనుటకు ప్రయత్నించండి.

మరణము ఎప్పుడు సంభవిస్తుందో తెలియదు. కాని మృత్యువు తప్పక సంభవించుననే విషయము విధితమే. కావున కేవలం దావా మీద ఆధారపడి ఆనందపడకండి. అది ఎన్నటికి ప్రయోజనము కలిగించదు. మానవుడు తనపై అనేక మరణములను సంభవించుకోనంత వరకు, అనేక మార్పులు, విప్లవములను దాటనంత వరకు అతడు మానవ నిజమైన ఉద్దేశమును పొందలేడు. వారిట్లనిరి. ఇది చాలా గమనించదగిన విషయము. దీనిని అలవోకగా తీసుకోవద్దు. ముస్లిం అగుట సులభము కాదు. ఒక వ్యక్తి మహోత్కృలైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాజీకుడై అవిశ్వాసుల వలె జీవితము గడుపుట ఎంతటి సిగ్గు చేటు. సారాంశమేమనగా అల్లాహ్ తఆలా ప్రియునిగా మారుట మానవుని జీవిత ఉద్దేశమనే విషయము బాగా అర్థమైనది. ఎందుకనగా అల్లాహ్ తఆలా ప్రియునిగా మారనంత వరకు దేవుని ప్రేమను పొందనంత వరకు సఫలమైన జీవితము గడపలేడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఆచరణతో నేర్పించిన ఇస్లాంను మీరు తమలో కల్పించుకోనంత వరకు ఈ విషయము మీలో ఏర్పడదు.

వారిట్లనిరి. అల్లాహ్ తఆలా ఏర్పరదలచిన జమాఅత్ ఆచరణ లేనిదే మనుగడ సాగించదు. ఆదమ్ కాలము నుండి మొదలైన అత్యంత గొప్ప జమాఅత్ ఇదే. ఈ విషయము తెలుపని ప్రవక్త ప్రపంచములో అవతరించలేదు. కనుక దీనిని గౌరవించండి. సత్యమైన పక్షము ఇదేనని తమ ఆచరణతో నిరూపించుటయే దీనిని గౌరవించట అగును. రమజాన్‌లో మనము పొందిన శిక్షను సంవత్సరం పొడుగున ఇతర నెలలో కూడ కొనసాగించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదాలలో నేను మీకు వివరించిన ప్రణాళికను ఆచరించుటకు శక్తిమేర ప్రయత్నించండి. తమ నమాజులను శ్రద్ధతో సలుపవలెను. పవిత్ర ఖుర్‌ఆన్‌ను ఆచరించండి. పరస్పర హక్కులను చెల్లించండి. దైవ ఏకత్వ స్థాపన కొరకు ప్రతి త్యాగము చేయండి. అప్పుడే మనము బైఅత్ హక్కు చెల్లించినవారమవుతాము. అల్లాహ్ తఆలా మనందరిని ఇందుకు అనుగ్రహించుగాక!

ప్రపంచ పరిస్థితులు మెరుగుపడుటకు ప్రపంచము కొరకు కూడ దుఆ చేయండి. పరస్పరం శత్రుత్వములు కొనసాగుతున్నవి, ఒక దేశము మరొక దేశముపై దాడులు చేస్తున్నది. వీరికి సద్బుద్ధి కలుగును గాక! ఈ విషయములను విడిచి పెట్టుదురు గాక! లేనిచో ప్రపంచము ఘోరమైన వినాశనము వైపు వెల్తుంది. వీరు తమను పుట్టించిన దేవుణ్ణి గుర్తుంతురు గాక! అప్పుడే వీరు రక్షించపబడుదురు. పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్, అల్‌జజాయిర్‌లో వున్న అహ్మదీ ఖైదీల కొరకు దుఆలు చేయండి. పాకిస్తాన్‌తో పాటు ఇతర దేశములలో వుంటున్న అహ్మదీయుల పరిస్థితుల కొరకు దుఆలు చేయండి. అల్లాహ్ తఆలా పరిస్థితులను మెరుగుపరచుగాక! పాకిస్తాన్‌లో కూడ అహ్మదీయులు స్వంతంత్రంగా జీవింతురు గాక! హుజూరె అన్వర్ ఖుత్బా ముగింపులో గౌ॥ అబ్దుల్ బాఖీ అర్షద్ గారి మరణ వార్త తెలిపి వారి సద్గుణములు, జమాఅత్ సేవలను ప్రస్తావించిన తర్వాత జుమా నమాజ్ అనంతరం వారి ప్రత్యక్ష అంత్యక్రియ నమాజ్ చదివింతునని ప్రకటించిరి.

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహూ వనస్తఈనుహూ వనస్తగ్‌ఫిరుహూ వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మ్ంయ్యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమ్ంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహూ వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ............................................. | ............................................. |
| ............................................. | ............................................. |
| ............................................. | ............................................. |
| ............................................. | ............................................. |